## నేడు జిల్లాలో వినోద్‌కుమార్ పర్యటన

- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఉదయం 8గంటలకు ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు ఇంట్లో అల్పాహారం స్వీకరించనున్నారు. 9గంటలకు గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్లు, ప్రకృతి వనం, హెల్త్‌సెంటర్, అంగన్‌వాడీ భవనం, మహిళా సంఘ భవనం, వైకుంఠధామాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 10:30గంటలకు బంధనకల్‌లో సబ్‌స్టేషన్, నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల కేంద్రంలో ఉదయం 11గంటలకు రైతు వేదిక వద్ద కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందిస్తారు. నామాపూర్‌లో ప్రగతి భవనం, రైతు వేదికను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12:15గంటలకు గన్నెవారిపల్లెలో సబ్ స్టేషన్, గ్రామ పంచాయితీ భవనం, మధ్యాహ్నం ఒంటి గంటకు పోతుగ సింగిల్ విండో కార్యాలయాన్ని సందర్శించనున్నారు. తర్వాత గ్రామంలోని డబుల్ బెడ్రూం ఇండ్లు, ప్రగతి భవనం, రైతు వేదికలను ప్రారంభించనున్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ, పోచమ్మ గుడి రోడ్డు, గంగమ్మ గుడి రోడ్లకు భూమి పూజ, అంగన్‌వాడీ, హెల్త్ సబ్‌సెంటర్‌ను ప్రారంభించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 1:30గంటలకు ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనాన్ని, పల్లె ప్రకృతి వనాన్ని, రైతు వేదిక, పీఏసీఎస్ గోదాం ప్రారంభించిన అనంతరం అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 3:30గంటలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి 120 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం చెక్కులు, 425 మందికి మహిళలకు కుట్టుమిషన్లు కలెక్టర్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నారు.

# నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది



అనుపురంలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, చల్మెడ లక్ష్మీనరసింహారావు

- వారి సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు
- అనుపురం, శాభాష్ పల్లిలో నూతన జీపీ భవనాలు ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ రూరల్, అక్టోబర్ 7: మిడ్‌మానేరు నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన వేములవాడ మండలం అనుపురం, శాభాష్‌పల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలోనే ముంపు గ్రామాల నిర్వాసితులకు రూ.14కోట్ల పరిహారం విడుదల కానుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ముంపు గ్రామాల పరిహారం కోసం రూ.230కోట్లు ఖర్చు చేశామన్నారు. ఉపాధి కోసం ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. గృహలక్ష్మి కోసం 574మంది దరఖాస్తు చేసుకోగా, అందరికి మంజూరు చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో మూడోసారి సీఎంగా కేసీఆర్, వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలన్నారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యల కోసం నిత్యం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో చర్చించామన్నారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ, ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రమేశ్‌బాబు సహకారంతో నిర్వాసితుల సమస్యలు ఇప్పటికే ఎన్నో పరిష్కారం అయ్యాయని, మిగతావి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముంపు గ్రామాల్లో పరిశ్రమలు స్థాపించి, ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, సర్పంచ్ వెంకటరమణ, వైస్ ఎంపీపీ ఆర్‌సీరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

రుద్రంగి, అక్టోబర్ 7: మండల కేంద్రంలో కరీంనగర్ రెనె దవాఖాన ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా సర్పంచ్ తర్రె ప్రభలత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెనె దవాఖాన వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## ఉత్తమ డిపో మేనేజర్ మురళీకృష్ణ




సజ్జనార్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న మురళీకృష్ణ

వేములవాడ రూరల్, అక్టోబర్ 7: వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణకు ఉత్తమ డిపో మేనేజర్‌గా పురస్కారం వరించింది. ఆర్టీసీలో గత రాఖీ పూర్ణిమ, శ్రావణ మాసం చాలెంజ్‌లు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే అందులో ఉత్తమ డిపోగా వేములవాడ, ఉత్తమ డిపో మేనేజర్‌గా మురళీకృష్ణ ఎంపికకాగా, శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మురళీకృష్ణకు సంస్థ ఎండీ సజ్జనార్ పురస్కారాన్ని అందజేశారు. కాగా, ఇందుకు సహకరించిన వేములవాడ ఆర్టీసీ డిపో ఉద్యోగులు, సిబ్బందికి డిపో మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

కోనరావుపేట, అక్టోబర్ 7: నిజామాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాలలో చదువుతున్న నల్ల రేశ్వన్, లక్ష్మీప్రజ్ఞ తాతయ్య రాజేశం, తండ్రి కమలాకర్ రూ.25వేల విలువైన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను వితరణ చేశారు. 150మంది చిన్నారులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో వాటర్‌ప్లాంట్‌ను అందించినట్లు తెలిపారు. దాతలకు హెచ్‌ఎం సత్తు రవీందర్, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఎస్ఎంసీ చైర్మన్ మామిడిపల్లి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ పొలుకుర్తి లత, ఉపాధ్యాయులు ఉన్నారు.

## యువకుడికి అభినందన

చందుర్తి, అక్టోబర్7: పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జాగిరి ప్రశాంత్‌గౌడ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా గౌడ సంఘం అధికార ప్రతినిధి బైరగోని రమేశ్ సన్మానించి అభినందించారు. భవిష్యత్‌లో ప్రశాంత్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ గౌడ సంఘం అధ్యక్షుడు మురళి గౌడ్, ఉపాధ్యక్షుడు దశరథంగౌడ్, దేవాగౌడ్, సాగర్, చంద్రయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య ఉన్నారు.

## నాంపల్లిగుట్ట హుండీ ఆదాయం ₹8లక్షలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 7: రాజన్న దత్తత దేవాలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయం హుండీ లెక్కింపును ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై శనివారం నిర్వహించారు. లెక్కింపులో ₹8.2లక్షల ఆదాయం, 1.9 గ్రాముల బంగారం, 500.5గ్రాముల వెండి సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

## ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతికి సన్మానం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 7: తంగళ్లపల్లిలో ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్దూరి తిరుపతి ఆధ్వర్యంలో సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, డైరెక్టర్ సద్ది రోజాను సత్కరించారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచ్ అంకారపు అనిత, మోర నిర్మల, నాయకులు కోడం సంధ్యారాణి, అంకారపు లక్ష్మి, రెడ్డి పరశురాములు, కందుకూరి రామాగౌడ్, ఎండీ హమీద్, తంగళ్లపల్లి పట్టణాధ్యక్షుడు బండి జగన్, నులుగొండ శ్రీనివాస్, వెంగళ రమేశ్ ఉన్నారు.

## లక్ష్మణ్‌కు పరామర్శ

కోనరావుపేట, అక్టోబర్ 7: మండల కేంద్రానికి చెందిన దండుగుల లక్ష్మణ్ దుబాయ్ జైలులో శిక్ష అనుభవించి మంత్రి కేటీఆర్ సహకారంతో ఇంటికి చేరుకోగా పలువురు నేతలు శనివారం పరామర్శించారు. ఇక్కడ ఒడ్డెర సంఘం మండలాధ్యక్షుడు దండువుల అంజి, యూత్ అధ్యక్షుడు నవీన్, జిల్లా నేత రమేశ్, ఎల్లారెడ్డిపేట మండలాధ్యక్షుడు శివరాత్రి లక్ష్మణ్, శ్రీను, రవి, సంతోష్, అశోక్ ఉన్నారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ

చందుర్తి, అక్టోబర్7: జోగాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జడ్పీటీసీ నాగం కుమార్ శనివారం పాఠ్యపుస్తకాలు, వర్క్‌షీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీటీసీ మ్యాకల గణేశ్, ఎస్ఎంసీ చైర్మన్ బోరుగాయ తిరుపతి, హెచ్ఎంలు సత్యనారాయణ, శ్రీధర్ రాజు, శ్రీనివాస్, కిషన్, కవిత, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సురేశ్, ఉమ, విద్యా వలంటీర్లు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇల్లంతకుంట, అక్టోబర్ 7: వెల్జీపూర్‌కు చెందిన ఓరెం అనిల్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి (27) అన్నదమ్ములు. ముస్కానిపేట గ్రామానికి బైక్‌పై పని మీద వచ్చి తిరిగివెళ్తుండగా మార్గమధ్యలో ఓ కంపెనీకి చెందిన మినీ డీజిల్ ట్యాంకర్‌కు వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అనిల్‌రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, దిలీప్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉండడం తో 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ఏరియా దవాఖాన తరలించగా, చికిత్స పొందు తూ మృతిచెందాడు.

ఒంటరితనం భరించలేక..

## యువకుడి ఆత్మహత్య

కోనరావుపేట, అక్టోబర్ 7: ఒంటరితనం భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మామిడిపల్లిలో శనివారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కులేరు దేవయ్య, జ్యోతి దంపతులకు కూతురు లక్ష్మి, కుమారుడు శ్రీనివాస్ ఉన్నారు. వీరంతా కూలీ పని చేసుకుంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్(22) టెంట్‌హౌస్ పనులకు వెళ్లి రాత్రి సమయాన వస్తుంటాడు. రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి ఇంటికి వచ్చి నిద్రించాడు. శనివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇంటి బయట ఉన్న బాత్‌రూమ్‌కు వెళ్లాడు. తెల్లారేసరికి బాత్‌రూమ్‌కు అనుకొని ఉన్న చెట్టుకు వేలాడుతున్న ఉన్న శ్రీనివాస్ మృతదేహం కనిపించడంతో ఆమె తల్లి గుండెలవిసేలే రోదించింది. శ్రీనివాస్ తండ్రి దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. బాధిత కుటుంబాన్ని సర్పంచ్ కొక్కుల భారత, ఉప సర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల కిషన్ రెడ్డి పరామర్శించారు.

# తంగళ్లపల్లిలో కాంగ్రెస్ నేతల దౌర్జన్యం

- భూవివాదంలో ఒకరిపై దాడి
- ప్రహరీ ధ్వంసం.. రంగంలోకి పోలీసులు
- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు టోనితో సహా నలుగురి రిమాండ్



ధ్వంసమైన షెడ్డు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 7: తంగళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతల దౌర్జన్యానికి పాల్పడిన ఘటన స్థానికులను భయాభ్రాంతులను గురిచేసింది. మండల కేంద్రంలో ఓ స్థల వివాదంలో ఒకరిపై దాడి చేసి, ప్రహరీని ధ్వంసం చేశారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని మండెపల్లి రోడ్డులో ఓ స్థల విషయంలో గత కొంతకాలంగా వివాదం కొనసాగుతుంది. ఈ క్రమంలో స్థలంలో ఇటీవలే యాజమాని శనిగరం తిరుపతి ప్రహరీ నిర్మించుకొని, షెడ్డును నిర్మించుకున్నాడు. అక్కడ దేవరాజు అనే సెక్యూరిటీ గార్డును నియమించారు. సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి వేళలో కాపలా ఉన్న సెక్యూరిటీ గార్డు దేవరాజుపై దాడిచేసి, స్థలంలోని ప్రహరీని, షెడ్డును ఐదుగురు ధ్వంసం చేశారు. తీవ్ర గాయాలపాలైన సెక్యూరిటీ గార్డు దేవరాజు తంగళ్లపల్లి ఠాణాలో ఫిర్యాదు చేశాడు. దీంతో శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాల్లం ప్రవీణ్(టోని), నాయకులు రవిగౌడ్, కిషన్, రాజశేఖర్, శ్రీకాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా, కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయానికి చేరుకుని, విడిపించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ అబ్బనవేని రవి, S/o పెద్ద నర్సింహులు, సుబ్రమన్యం నగర్, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం, ప్లాట్ నెం. 39, దీని యొక్క విస్తీర్ణం: 217.62 చ॥గ॥, దీని సర్వే నెం. 134, కోనాయిపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 07-10-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 9849331558

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ శివరాత్రి నర్సవ్వ, W/o రాజయ్య @ చిన్న రాజయ్య, రాజన్నపేట్ గ్రామం, ఎల్లారెడ్డిపేట్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం, ప్లాట్ నెం. 7, దీని యొక్క మొత్తం విస్తీర్ణం: 149.50 చ॥గ॥, దీని సర్వే నెం. 410, ఎస్.సి కాలనీ, గొల్లపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 07-10-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 9849331558

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ దండుగుల శంకర్, S/o చిన్న నర్సయ్య, నాంపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం, ప్లాట్ నెం. 8, దీని విస్తీర్ణం: 150.00 చ॥గ॥, దీని సర్వే నెం. 113, తిప్పాపూర్ గ్రామం, వేములవాడ మండల, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 07-10-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 9849331558